పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
పోరు తెలంగాణ
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
పోరు తెలంగాణ తెలుగు పత్రికకు జిల్లా వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారిగా ఆర్.సి. ఇంచార్జీలు
మండలాల వారిగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది.
R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily
పోరు తెలంగాణ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9440019875, 8555918136

కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 10 ఆదివారం 02 - 11 - 2025 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

## నిధుల డైవర్షన్ పై కేంద్రం సీరియస్ నిఘా



- కేంద్రం నుంచి మంజూరైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇతర పథకాలకు డైవర్షన్ చేయడంపై కేంద్ర ప్రభుత్వ శాఖలు సీరియస్ గా నిఘా పెట్టాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.
- రాష్ట్రంలో నిధుల డైవర్షన్ కోసం ప్రయత్నిస్తున్నారని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిధులు మళ్లించిందని ఆరోపించారు మిగతా 2లో

## రేవంత్ రెడ్డి ఆల్మట్టి ఎత్తు పెంచడాన్ని ఆపాలి

వానలు పడకపోతే నీళ్లు వచ్చే పరిస్థితే లేదని స్పష్టం చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లాకు ఆనుకుని ఉన్న కర్నాటకలో ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచుతున్నారని, దానిని ఆపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు.

జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కవిత మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు.

కర్నాటకలో ఉన్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని రేవంత్ రెడ్డి ఆ ప్రాజెక్టు ఎత్తు పెంచకుండా ఆపాలని సూచించారు.

ప్రాజెక్టు ఎత్తు పెరిగితే కృష్ణా కాలువలో క్రికెట్ మ్యాచ్ ఆడుకోవాలని చుక్క నీరు కూడా రాదని చెప్పారు.

తెలంగాణ ఉద్యమం సమయంలో జాగృతి అనేక కారక్రమాల్లో పాల్గొన్నట్టు తెలిపారు.

ప్రజల సహకారంతో జాగృతిని నిర్మించుకున్నామని దానిని కొనసాగిస్తున్నామని చెప్పారు.


భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని.. కానీ సామాజిక తెలంగాణ సాధనలో మాత్రం ఒక అడుగు వెనుకనే ఉన్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

**అలా అయితే కృష్ణా నదిలో క్రికెట్ ఆడుకోవడమే.**

**రైతులు ఇబ్బంది పడతారు**

**ఎట్టిపరిస్థితుల్లోనూ దానిని ఆపాలని చెప్పారు.**

మహబూబ్‌నగర్ జిల్లాకు ఆనుకుని ఉన్న కర్నాటకలో ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచుతున్నారని, దానిని ఆపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. మిగతా 2లో



అధికారం.. ఆత్మగౌరవం, సామాజిక తెలంగాణ నినాదంతో తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు. విప్లవాత్మత చర్యల వల్ల సామాజిక తెలంగాణ సాధ్యమని స్పష్టం చేశారు. వివక్ష లేని సమాజం కోసం సామాజిక తెలంగాణ రావాలన్నారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా?.. బీజేపీలో ఉన్నారో తెలియడం లేదని ఎద్దేవా చేశారు.

## ఫీల్డ్ లెవెల్‌లో హై అలెర్ట్‌గా ఉండాలి



- మొంథా తుపాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.
- ఈ నేపథ్యంలోనే ఆర్ అండ్ బీ అధికారులు ఫీల్డ్ లెవెల్‌లో హై అలర్ట్‌గా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.

మొంథా తుపాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆర్ అండ్ బీ అధికారులు ఫీల్డ్ లెవెల్‌లో హై అలర్ట్‌గా ఉండాలని మిగతా 2లో

## త్వరలోనే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

ఒప్పందంపై డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన


నెలల తరబడి చర్చలకు తెరపడనున్న వైనం



భారత్, అమెరికా మధ్య చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందంపై త్వరలోనే సంతకాలు జరగనున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. తన ఆసియా పర్యటనలో చివరిగా మిగతా 2లో

## భారత్‌తో లోతైన చర్చలే జరిపాం: చైనా

చైనా-భారత్ నడుమ సరిహద్దు సమస్య పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడింది.



చైనా-భారత్ నడుమ సరిహద్దు సమస్య పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడింది. ఇరు దేశాల సైన్యాలు ఈ మేరకు లోతైన చర్చలే జరిపినట్లు చైనా రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం అధికారికంగా ప్రకటించింది. మిగతా 2లో

## గాజాపై భీకర దాడికి నెతన్యాహూ ఆదేశం

గాజా ప్రాంతంపై భీకర దాడులు చేపట్టాలని సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ తెలపగా, అలాగైతే బందీల మృతదేహాల అప్పగింత ఆలస్యమవుతుందని హమాస్ హెచ్చరించింది.



టెల్‌అవీవ్: గాజా ప్రాంతంపై భీకర దాడులు చేపట్టాలని సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ తెలపగా, అలాగైతే బందీల మృతదేహాల అప్పగింత మిగతా 2లో

## రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు ఖాళీగా లేదు

**లాలూయాదవ్, రాహుల్‌గాంధీ అక్రమార్కులకు రక్షకులు**

నితీశ్ బీహార్ సీఎంగా, కేంద్రంలో మోదీ ప్రధానిగా ఉంటారన్న అమిత్ షా

మరోవైపు, తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించిన మహాఘట్‌బంధన్

కాంగ్రెస్ , ఆర్‌జేడీ లపై విమర్శనాస్త్రాలను సంధించారు.

బీహార్‌లో వంశపారంపర్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని విపక్షాలపై తీవ్ర ఆరోపణలు చేశారు.



రాజకీయాల్లో ఏ సీటు ఖాళీగా లేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మిగతా 2లో

## పోటీ పరీక్షల కోసం అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్లు



గ్రామీణ యువత కోసం ఏర్పాటు: డిప్యూటీ సీఎం భట్టి

వచ్చే ఏడాది నుంచి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు

దేశానికే ఆదర్శంగా తెలంగాణ విద్యారంగం

మధిర: తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో దేశానికే ఆదర్శంగా నిలిచేలా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, ఆయన ఆలోచనలకు అనుగుణంగా ఆర్థిక శాఖలో ప్రణాళి కలు రూపొందించి ముందుకు మిగతా 2లో

## ఎవరైనా చనిపోతే కాంగ్రెస్ నేతలకు బాధ కలగదా?

**కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదా..?**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు పెంచింది. కులసంఘాలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ .

తాజాగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు.



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు పెంచింది. కులసంఘాలతో వరుసగా మిగతా 2లో

## ప్రజలు ప్రభుత్వ ఆదేశాలను పాటించాలి



- మొంథా తుపాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందునా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క ఆదేశించారు.
- మొంథా తుపాను ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో ఆమె బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.
- అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, అత్యవసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా ఆదేశించారు.

మొంథా తుపాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందునా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క మిగతా 2లో

## రైతులకు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతేమొంథా ప్రభావం అధికంగా ఉన్న జిల్లాలల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై హైడ్రా, జీహెచ్ఎయుసీ వెంటనే స్పందించాలి

ప్రపంచ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్ నగరయు వేదిక కావాలనేది తన సంకల్పం

హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్ సిటీ, హైదరాబాద్‌లో చిత్రీకరణ జరిగేలా బాధ్యత తీసుకుంటానన్న సీఎం

మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

వాయుగుండం ప్రభావంపై ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని, వారికి దిశానిర్దేశం చేశారు

వరి కోతల సమయం కావడంతో పాటు పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మొంథా తుపాను ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**మొంథా తుపాను ప్రభావంపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా**

**ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయండి**

**ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దింపండి**

**అధికారంలోకి వచ్చిన వెంటనే గద్దర్ పేరు మీద అవార్డులను ప్రవేశపెట్టాం**



నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు.

మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాయుగుండం ప్రభావంపై ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడి వివరాలు మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ఖరీదైన ప్రాంతమే కానీ వారి బాధలు వర్ణనాతీతం



- జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దీపక్ రెడ్డి తరపున ఈటల రాజేందర్ ప్రచారం
- జూబ్లీహిల్స్‌లో మురికి కాలువలు, దుర్వాసన, గతుకుల రోడ్లు కూడా కనిపిస్తాయన్న ఈటల
- బస్తీల్లోని ప్రజల బాధలు వర్ణనాతీతమన్న ఈటల రాజేందర్

జూబ్లీహిల్స్ అంటే హైదరాబాద్ నగరంలో అత్యంత ఖరీదైన ప్రాంతమే అయినప్పటికీ, ఇదే నియోజకవర్గంలోని బస్తీల్లో ప్రజల బాధలు వర్ణనాతీతమని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ అన్నారు. మిగతా 2లో

## త్వరలోనే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

దక్షిణ కొరియాలో ఉన్న ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ తాజా ప్రకటనతో ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య ఒప్పందం ఖరారవడం ఇక లాంఛనమేనని తెలుస్తోంది.కొన్ని నెలలుగా ఈ ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం, ఇరు దేశాల మధ్య టారిఫ్‌లకు సంబంధించిన వివాదాల కారణంగా ఈ చర్చలు ముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలో ట్రంప్ మాట్లాడుతూ.. "నేను భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకుంటున్నాను. ప్రధాని నరేంద్ర మోదీ అంటే నాకు ఎంతో గౌరవం, ప్రేమ ఉన్నాయి. మా మధ్య గొప్ప సంబంధం ఉంది" అని పేర్కొన్నారు.భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించుకోవడానికి అంగీకరించడంతో, భారత వస్తువులపై విధిస్తున్న 50 శాతం టారిఫ్‌ను 16 శాతానికి తగ్గించడానికి అమెరికా ఒప్పుకున్నట్లు గతవారం వార్తలు వచ్చాయి.

## భారత్‌తో లోతైన చర్చలే జరిపాం: చైనా

ఢిల్లీ వర్గాలు ఈ ప్రకటనను ధృవీకరించాల్సి ఉంది.పశ్చిమ సరిహద్దు ప్రాంతాల నిర్వహణపై కీలక చర్చలు జరిగాయని చైనా రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. భవిష్యత్తులో సైనిక , దౌత్య మార్గాల ద్వారా చర్చలు కొనసాగించేందుకు ఇరు దేశాలు అంగీకరించినట్లు తెలిపింది. ఈ సమావేశం అక్టోబర్ 25వ తేదీన భారత వైపు ఉన్న ఒక నిర్దిష్ట సమావేశ స్థలంలో జరిగినట్లు తెలుస్తోంది. అయితే.. ఇదే తరహాలో జూలైలో కూడా లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ పరిసర ప్రాంతాల్లో పరిస్థితులపై చర్చలు జరిగాయి. చైనా ఈ చర్చలను కూడా "స్పష్టమైన"విగా పేర్కొంది. ఆ సమయంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ.. సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుతంగా, సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని.. ద్వైపాక్షిక సంబంధాలు క్రమంగా సాధారణ స్థితికి చేరుతున్నాయని తెలిపింది.

## గాజాపై భీకర దాడికి నెతన్యాహూ ఆదేశం

ఆలస్యమవుతుందని హమాస్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 10న అమెరికా మధ్యవర్తిత్వంతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమలు ప్రశ్నార్థకంగా మారింది. దక్షిణ గాజాలోని రఫాలో తమ బలగాలపై హమాస్ మంగళవారం కాల్పులు జరిపిందని ఇజ్రాయెల్ ఆరోపించింది. అంతేకాకుండా, ఇప్పటికే స్వాధీనం చేసుకున్న బందీ అవశేషాలను మళ్లీ అప్పగించిందంటూ హమాస్‌ను తప్పుబట్టింది. ఒప్పందాన్ని హమాస్ ఉల్లంఘించిందని స్పష్టమవుతోందని, బదులుగా గాజాపై భీకర దాడులు చేపట్టాలని ప్రధాని నెతన్యాహూ ఆదేశించారు. అయితే, నెతన్యాహూ హెచ్చరిక కారణంగా మంగళవారం దొరికిన మరో బందీ మృతదేహాన్ని అప్పగింత ఆలస్యమవుతుందని హమాస్ తెలిపింది. ఇప్పటికీ 13 మంది బందీల మృతదేహాలు హమాస్ వద్ద ఉన్నట్లు అంచనా.

## ప్రజలు ప్రభుత్వ ఆదేశాలను పాటించాలి

ఆదేశించారు.మొంథా తుపాను ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో ఆమె బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, అత్యవసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా ఆదేశించారు. పలు చోట్ల రైళ్లు నిలిపివేసిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని, ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు తీర్చాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయరాదని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని సీతక్క కోరారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదన్నారు.

## జూబ్లీహిల్స్ ఖరీదైన ప్రాంతమే కానీ వారి బాధలు వర్ణనాతీతం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఆయన నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేరుకే ఇది జూబ్లీహిల్స్ అని, కానీ ఇక్కడ కూడా మురికి కాలువలు, దుర్వాసన, గతుకుల రోడ్లు కనిపిస్తాయని అన్నారు.ఏ పేదవాడిని కదిలించినా తమను పట్టించుకునే వారే లేరని బాధపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్‌ల విషయంలో నిన్న బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అదే గతి పడుతుందని అన్నారు. 40 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ ఎలా ఉందో.. ఇప్పుడు కూడా అలాగే ఉందని ఎద్దేవా చేశారు.మంత్రుల మధ్య ఏమాత్రం సమన్వయం లేదని ఈటల రాజేందర్ అన్నారు. మంత్రులకు డబ్బులు సంపాదించుకోవడానికి, దోచుకోవడానికే సమయం సరిపోతుందని విమర్శించారు.

## నిధుల డైవర్షన్ పై కేంద్రం సీరియస్ నిఘా

కేంద్రం నుంచి మంజూరైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇతర పథకాలకు డైవర్షన్ చేయడంపై కేంద్ర ప్రభుత్వ శాఖలు సీరియస్ గా నిఘా పెట్టాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.రాష్ట్రంలో నిధుల డైవర్షన్ కోసం ప్రయత్నిస్తున్నారని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిధులు మళ్లించిందని ఆరోపించారు. ఇవాళ కరీంనగర్, రాజన్న సిరిసిల్లా జిల్లాల దిశ(డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ) మీటింగ్?లో ఆయన పాల్గొని మాట్లాడారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని నిధుల మళ్లింపుల విషయంలో అన్ని రాష్ట్రాలతో కేంద్రం సమన్వయం చేసుకుంటోందన్నారు. అధికారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రెండు కళ్ళుగా భావించాలని, ఒంటి కన్నుతో చూస్తే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.

## ఫీల్డ్ లెవెల్‌లో హై అలెర్ట్‌గా ఉండాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.అత్యవసరం అయితేనే తప్ప.. అధికారులెవరూ సెలవుపై వెళ్లొద్దని సూచించారు. మాన్సూన్ సీజన్‌లో ఎలాగైతే ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామో.. భారీ వర్షాలు కురుస్తుండటం అదే స్ఫూర్తితో పని చేయాలన్నారు.ప్రజలను అప్రమత్తం చేయడానికి పోలీసు, రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, పీఆర్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. కాజ్ వేలు, కల్వర్టులు వద్ద ప్రమాద హెచ్చరికలతో కూడా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఆర్ అండ్ బీ ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ సెంటర్ అన్ని జిల్లాలతో అనుసంధానం చేయాలని అధికారులకు సూచించారు. ఎమర్జెన్సీ అయితేనే ప్రజలు రోడ్లపైకి రావాలి..

### దానికి వ్యతిరేకంగా మా పోరాటం కొనసాగుతుంది : ప్రియాంకాగాంధీ

బీహార్ లో మాదిరిగానే దేశమంతటా ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో ముందుగా రివిజన్ చేపట్టి మిగతా రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలను ఆ తర్వాత సవరించాలని ఎన్నికల సంఘం భావిస్తోంది.ఈ నేపథ్యంలో వాయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ దగ్గర మీడియా ప్రతినిధులు ఈ విషయాన్ని ప్రస్తావించారు. కోజికోడ్‌కు వచ్చిన ఆమెను స్థానిక మీడియా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై అభిప్రాయం కోరింది. దాంతో తాము స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు వ్యతిరేకమని ప్రియాంకాగాంధీ స్పష్టంచేశారు.

## తెలంగాణ కేబినెట్‌లోకి అజారుద్దీన్

ఎల్లుండి తెలంగాణ కేబినెట్ విస్తరణ జరగనుంది. ప్రస్తుతం మూడు మంత్రి పదవులు ఖాళీ ఉండగా.. ఎల్లుండి(అక్టోబర్ 31, శుక్రవారం) కేబినెట్‌లోకి అజారుద్దీన్ చేరనున్నారు. రాజభవన్‌లో ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ తర్వాత మరో రెండు మంత్రి పదవులను భర్తీ చేసే అవకాశం ఉంది. కొన్ని నెలల క్రితం రేవంత్‌రెడ్డి. ?ముగ్గురిని మంత్రి వర్గంలోకి తీసుకున్నారు.అజారుద్దీన్‌కి ఎమ్మెల్సీ ఇస్తామని గతంలో కాంగ్రెస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించింది.

## ఇందిరాగాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే.. మోదీని ప్రపంచ దేశాలు శాసిస్తున్నాయి

దేశ ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు ఇందిరాగాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే, నేడు ప్రధాని మోదీని ప్రపంచ దేశాలు శాసిస్తున్నాయని ఆయన విమర్శించారు.తెలంగాణలో 14, ఆంధ్రప్రదేశ్‌లో 20 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని జగ్గారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ ప్రధాని అయితే తెలంగాణ అభివృద్ధి చెందడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్యాకేజీ, విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కారం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అవుతాయని హామీ ఇచ్చారు.

## మాపై దుష్ప్రచారంలో బీజేపీ, బీఆర్ఎస్ పోటీ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మెజార్టీని పెంచుకునేందుకు కాంగ్రెస్ పని చేస్తుంటే... బీజేపీ, బీఆర్ఎస్ మాత్రం మాపై తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పోటీ పడుతున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డిగూడలోని శాలివాహన నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమ స్వార్థ రాజకీయాల కోసం బీఆర్ఎస్, బీజేపీ అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని మండిపడ్డారు.

# రైతులకు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

తెలుసుకుని, వారికి దిశానిర్దేశం చేశారు.వరి కోతల సమయం కావడంతో పాటు పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మొంథా తుపాను ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడంతో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారిమళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.తుపాను ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలన్నారు.నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు.రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లో లెవల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తుపాను ప్రభావంతో వర్షపు నీరు నిలువ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించే అవకాశం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు.వైద్యారోగ్య శాఖ తగినంత మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం, పశునష్టం చోటుచేసుకోకుండా శాఖలు జాగ్రత్తలు వహించాలన్నారు.రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని ఆదేశించారు.ప్రపంచ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్ నగరాన్ని వేదికగా నిలపడమే తన సంకల్పమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, ఐటీ, ఫార్మా రంగాల మాదిరిగానే సినీ పరిశ్రమకు కూడా ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. సినీ పరిశ్రమ తనకు అండగా నిలిస్తే హాలీవుడ్‌ను సైతం హైదరాబాద్‌కు తీసుకువచ్చే బాధ్యత తాను తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.హాలీవుడ్ చిత్రాల చిత్రీకరణ రామోజీ ఫిల్మ్ సిటీతో పాటు హైదరాబాద్‌లో జరిగేలా చూస్తానని రేవంత్ రెడ్డి అన్నారు. కార్మికుల కష్టాలు తనకు తెలియవనే భావన ఎవరికీ వద్దని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడుస్తున్నా సినిమా అవార్డులు ఇవ్వలేదని, అందుకే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గద్దర్ పేరు మీద అవార్డులను ప్రవేశపెట్టామని ఆయన గుర్తు చేశారు.ఫ్యూచర్ సిటీలో సినిమా పరిశ్రమకు ప్రాధాన్యత కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. సినీ కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాలలను నిర్మించి, ఉచితంగా విద్యను అందిస్తామని ప్రకటించారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్యతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం కూడా అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.సినీ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వం తరపున రూ. 10 కోట్లు డిపాజిట్ చేస్తామని ఆయన వెల్లడించారు. సినిమా టిక్కెట్ల పెంపు ద్వారా వచ్చే అదనపు ఆదాయంలో 20 శాతం కార్మికులకు ఇవ్వాలని సూచించారు. కార్మికులకు లాభాల్లో 20 శాతం వాటా ఇస్తేనే టిక్కెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతిస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు కూడా అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.మొంథా తుపాను ప్రభావంపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను బుధవారం ఆరా తీశారు.వరి కోతల సమయం కావడం, పలుచోట్ల కళ్లాల్లో ధాన్యం ఉన్న నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం స్పష్టం చేశారు. మొంథా తుపాను ప్రభావం ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో అధికంగా ఉండటం, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండటంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారి మళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# రేవంత్ రెడ్డి ఆల్మట్టి ఎత్తు పెంచడాన్ని ఆపాలి

జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కవిత మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కర్నాటకలో ఉన్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని రేవంత్ రెడ్డి ఆ ప్రాజెక్టు ఎత్తు పెంచకుండా ఆపాలని సూచించారు.ప్రాజెక్టు ఎత్తు పెరిగితే కృష్ణా కాలువలో క్రికెట్ మ్యాచ్ ఆడుకోవాలని చుక్క నీరు కూడా రాదని చెప్పారు. రైతులు ఇబ్బంది పడతారని అన్నారు. వానలు పడకపోతే నీళ్లు వచ్చే పరిస్థితే లేదని స్పష్టం చేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ దానిని ఆపాలని చెప్పారు. తెలంగాణ ఉద్యమం సమయంలో జాగృతి అనేక కారక్రమాల్లో పాల్గొన్నట్టు తెలిపారు. ప్రజల సహకారంతో జాగృతిని నిర్మించుకున్నామని దానిని కొనసాగిస్తున్నామని చెప్పారు.భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని.. కానీ సామాజిక తెలంగాణ సాధనలో మాత్రం ఒక అడుగు వెనుకనే ఉన్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. జాగృతి జనం బాట పేరిట చేపట్టిన పాదయాత్రలో భాగంగా బుధవారం మహబూబ్ నగర్‌లో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. సామాన్యులకు కనీస వైద్యం అందించ లేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు మంజూరు చేయకపోవడం వల్ల పేద విద్యార్థులు చదువులు వదిలి ఇంటి వద్దే ఉంటున్నారని చెప్పారు. భూమి కోసం.. భుక్తి కోసం.. విముక్తి కోసం చేసిన ఉద్యమం విజయవంతమైందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో జాగృతి సంస్థ కీలక పాత్ర పోషించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం ఆసుపత్రులు, గురుకులాలను నడిపే స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం లేదని విమర్శించారు. అధికారంలో అందరికీ వాటా దక్కాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ స్థానిక సంస్థ ఎన్నికల్లో వర్తిస్తుందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల పరిస్థితి తేలడం లేదంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముస్లిం, లంబాడిలు లేని మొట్టమొదటి కేబినెట్ ఇదంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేశారు.ఆత్మగౌరవం కలిగిన అధికారం కావాలని కవిత ఆకాంక్షించారు. అధికారం.. ఆత్మగౌరవం, సామాజిక తెలంగాణ నినాదంతో తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు. విప్లవాత్మత చర్యల వల్ల సామాజిక తెలంగాణ సాధ్యమని స్పష్టం చేశారు. వివక్ష లేని సమాజం కోసం సామాజిక తెలంగాణ రావాలన్నారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా?.. బీజేపీలో ఉన్నారో తెలియడం లేదని ఎద్దేవా చేశారు.పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు వెంటనే పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పథకం పనులు ఆలస్యం వల్ల పక్క రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ఆ నీటిని తరలించుకు పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టి ప్రాజెక్ట్ ఎత్తు పెంచితే పాలమూరు జిల్లాలోని కృష్ణానదిలో క్రికెట్ ఆడుకోవల్సిందేనంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వెంటనే ఆల్మట్టి ఎత్తును అడ్డుకునేందుకు ప్రయత్నించాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి కల్వకుంట్ల కవిత సూచించారు.రాష్ట్రంలో నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. తేమ ఎంత ఉన్నా.. పత్తి, వడ్లు, ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. అందుకోసం అన్ని రాజకీయ పార్టీల బృందాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్లాలని డిమాండ్ చేశారు.

# రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు ఖాళీగా లేదు

బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దర్భంగా లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ , ఆర్‌జేడీ లపై విమర్శనాస్త్రాలను సంధించారు. బీహార్‌లో వంశపారంపర్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని విపక్షాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీ యాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలనుకుంటున్నారని, సోనియాగాంధీ రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలనుకుంటున్నారని పేర్కొన్నారు. బీహార్‌లో సీఎం సీటు.. ఢిల్లీలో పీఎం సీట్లు ఖాళీ లేవంటూ సెటైర్లు వేశారు.బిహార్‌ను దేశంలో అగ్ర పథాన నిలిపేందుకు బీజేపీ యువతపై దృష్టి పెడుతోందని అన్నారు. ఈ క్రమంలోనే 25 ఏళ్ల మైథిలీ ఠాకూర్ అనే గాయనికి పార్టీ టికెట్ ఇచ్చామని గుర్తు చేశారు. నీతీష్ కుమార్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అత్యద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. జీవికా దీదీలకు ఆర్థిక సాయం, పెన్షన్ పెంపు వంటివి ఇందులో ఉన్నాయని తెలిపారు. ఫోడర్ స్కామ్, ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్‌లతో ఆర్జేడీ బిహార్‌ను లూఠీ చేసిందని కామెంట్ చేశారు. మిథిలా సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడేందుకు దర్భంగాలో రూ.500 కోట్లతో సాంస్కృతిక మ్యూజియాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సంవత్సరాల తరబడి శ్రీరాముడు ఓ గుడారంలో ఉన్నాడని.. నాటి యూపీఏ ప్రభుత్వంలో ఉన్న టీఎంసీ, సమాజ్‌వాదీ, ఆర్జేడీ పార్టీలు ఎవరూ రామ మందిరం నిర్మాణాన్ని పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రామ మందిరాన్ని నిర్మించామని అన్నారు. బిహార్‌కు నీతీష్ కుమార్, చిరాగ్ పాశ్వాన్ నాయకత్వం ఉందని, ప్రధాని ఆశీస్సులు కూడా వారికి ఉన్నాయని, ఈ ఎన్నికల్లో బలంగా నిలుస్తామని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.బీహార్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు ఖాళీగా లేదని ఆయన స్పష్టం చేశారు. నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఉంటారని తేల్చి చెప్పారు.బీహార్‌లోని దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు వారసత్వ రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. లాలూ ప్రసాద్ యాదవ్ తన తనయుడిని ముఖ్యమంత్రిగా చేయాలని చూస్తే, సోనియా గాంధీ తన కొడుకును ప్రధానమంత్రిని చేయాలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ ప్రకటించింది. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించలేదు. దీంతో విపక్షాలు ఈ అంశాన్ని లేవనెత్తాయి. ఈ నేపథ్యంలో నితీశ్ కుమార్ నాయకత్వంలోనే బీహార్ ఎన్నికలకు వెళతామని ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తాజాగా, నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని అమిత్ షా తేల్చి చెప్పారు.ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ అక్రమార్కులకు రక్షకులుగా ఉంటున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. ఓటర్ల జాబితాలో అక్రమంగా చేరినవాళ్లను తొలగించవద్దని వారు డిమాండ్ చేస్తున్నారని మండిపడ్డారు.బెగుసరాయ్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్ షా ప్రసంగించారు. దేశంలో అక్రమంగా చొరబడి ఓటర్ల జాబితాల్లో పేర్లు నమోదు చేసుకున్నవారిని తొలగించాలా.. వద్దా..? అని ఓటర్లను ఉద్దేశించి షా ప్రశ్నించారు. యావత్ బీహార్‌ను ఇస్లామిక్ రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ఇక్కడ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా పురుడుపోసుకుందని షా ఆరోపించారు.కానీ ప్రధాని నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా 100 ప్రదేశాల్లో సోదాలు చేయించి పీఎఫ్ఐ సభ్యులను అరెస్ట్ చేయించారని, అందరినీ జైల్లో పెట్టించారని అమిత్ షా తెలిపారు. మీరంతా ఆ పీఎఫ్ఐ సభ్యులను వదిలిపెట్టాలని కోరుకుంటున్నారా..? అని ఓటర్లను ప్రశ్నించారు. పీఎఫ్ఐ అనేది జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థ అని, అందుకే ప్రధాని మోదీ ఆ సంస్థపై నిషేధం విధించారని తెలిపారు.కానీ ఇప్పుడు లాలూ ప్రసాద్ యాదవ్ పీఎఫ్ఐ సభ్యులను పగటి కలల్లో విహరింప జేస్తున్నారని, తాము అధికారంలోకి రాగానే మిమ్మల్ని జైళ్ల నుంచి విడుదల చేస్తామని వారికి హామీ ఇచ్చారని అమిత్ షా ఆరోపించారు. కానీ ప్రధాని మోదీ మాత్రం భారత భూభాగంపైన ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని తుడిచిపెట్టే పనిలో ఉన్నారని చెప్పారు.

# ఎవరైనా చనిపోతే కాంగ్రెస్ నేతలకు బాధ కలగదా?

సమావేశాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . తాజాగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే ఏమైనా జరగొచ్చుని.. మూడేళ్ళ వరకు ఎదురుచూడాల్సిన అవసరం ఉండదని తెలిపారు. కాంగ్రెస్ పైసలు ఇస్తే తీసుకోవాలని.. కానీ ఓటు మాత్రం బీఆర్ఎస్‌కు వేయాలని కోరారు. కత్తి వాళ్లకు ఇచ్చి.. యుద్ధం తమను చేయమంటే ఎలా అని ప్రశ్నించారు. కత్తి తమకు ఇవ్వాలని... కాంగ్రెస్‌తో యుద్ధం చేసే బాధ్యత తమది అని స్పష్టం చేశారు.ఎస్సీలు, ఎస్టీలు, ముస్లింలు, మహిళలు, వృద్ధులు అందరూ బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. కోటి మందిని కోటీశ్వరులను చేయడం ఏంటో కానీ.. మహిళలకు ఇస్తామన్నవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భర్త చనిపోతే భార్యకు బాధ ఉండదా..? మాగంటి సునీతపై కామెంట్ చేయడానికి మంత్రులకు సిగ్గు ఉండాలంటూ ఫైర్ అయ్యారు. వాళ్ల కుటుంబంలో ఎవరైనా చనిపోతే కాంగ్రెస్ నేతలకు బాధ కలగదా అంటూ నిలదీశారు. కాంగ్రెస్ అభ్యర్థి సోదరుడికే మూడు ఓట్లు ఉన్నాయంటూ వ్యాఖ్యలు చేశారు.ప్రజలు ఎలాగూ ఓటేయరని తెలిసి.. దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే.. వారి ఓటు కూడా ఎవరో ఒకరు వేసేస్తారని తెలిపారు. అది జరగకుండా.. ప్రజలు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని వినతి చేశారు. మున్నూరు కాపులను కేసీఆర్ ఎలా చూసుకున్నారో అందరికీ తెలుసన్నారు. మున్నూరు కాపులకు సముచిత గౌరవం, సముచిత ప్రాధాన్యం ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పుకొచ్చారు. రైతులకు దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని మంచి పనులు కేసీఆర్ చేశారని వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కూడా సరిగా ఉండట్లేదని విమర్శించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత ఫ్రీ వాటర్ స్కీం కూడా ఎత్తేస్తారని.. ఒక ఇంటర్వ్యూలో సీఎం రేవంత్ రెడ్డే ఈ విషయాన్ని బయటపెట్టారని తెలిపారు. ఒక్క కొత్త రోడ్డు లేదని.. కొత్త బ్రిడ్జ్ లేదని.. కొత్త బిల్డింగ్ కట్టలేదని విమర్శించారు. కానీ.. కేసీఆర్ కట్టిన బిల్డింగ్‌లను మాత్రం ఓపెన్ చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అంటూ బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేస్తేనే జరుగుతుందని బీఆర్ఎస్ ముందే చెప్పిందన్నారు. రేవంత్ .. తన చేతిలో లేని ముచ్చట చెప్తూ.. ఇవ్వాల్సిన వాటి గురించి మాట్లాడరంటూ ఎద్దేవా చేశారు. పార్లమెంట్‌లో బిల్లు పెడితే బీఆర్ఎస్ కూడా మద్దతు ఇస్తుందని చెప్పామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.కాగా.. తెలంగాణభవన్‌లో జరిగిన మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనంలో పొన్నాల లక్ష్మయ్య, వద్దిరాజు రవిచంద్ర, గంగుల కమలాకర్, దాస్యం వినయ్ భాస్కర్, శంబీపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల కోసం అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్లు

సాగుతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఖమ్మం జిల్లా మధి రలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. అనంతరం భట్టి మీడియాతో మాట్లాడుతూ.. గ్రామీణ యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు పట్టణాలకు వెళ్లకుండా నియోజకవర్గ కేంద్రాల్లోనే అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్లలో మెటీరియల్‌తోపాటు డిజిటల్ లైబ్రరీ అందుబాటులో ఉంటుందన్నారు. రాష్ట్రం, దేశంలో నిష్ణాతులైన అధ్యాపకులతో ఆన్‌లైన్ బోధన ఉంటుందని చెప్పారు. తొలి విడతగా ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో వీటిని ప్రారంభించేలా ప్రతిపాదనలు సిద్ధమైనట్లు తెలిపారు.

## శరవేగంగా నిర్మాణం

విద్యావ్యవస్థలో గేమ్ చేంజర్‌గా నిలిచే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రారంభిస్తామని, ఇప్పటికే నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయని భట్టి తెలిపారు. విద్యార్థులు పోషకాహార లోపంతో ఇబ్బంది పడొద్దనే భావనతో సీఎం రేవంత్‌రెడ్డి వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం అందించాలని నిర్ణయించగా, ఆర్థిక శాఖ ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని, పాలిటెక్నిక్ కళాశాలల్లో అవసరమైన వసతులు కల్పించి ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తామని వెల్లడించారు. అంతేకాక ప్రతీ మండలంలో పదేసి గ్రామాలకు ఒకటి చొప్పునమూడు ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి దశలవారీగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం సీఎస్ఆర్ నిధుల ద్వారా స్థానికంగా అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, పాఠశాల విద్య డైరెక్టర్ నికోలస్, ఇంటర్మీడియెట్ విద్య కార్యదర్శి ఆదిత్య భాస్కర్, ఈడబ్ల్యూఎస్ ఐడీ ఎండీ గణపతిరెడ్డి, ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.

## ఎన్పీడీసీఎల్‌కు రెండు ఐఎస్ఓ సర్టిఫికెట్లు

మధిర: అత్యంత ప్రతిష్టాత్మకమైన రెండు ఐ ఎస్ఓ సర్టిఫికెట్లు టీజీ ఎన్పీడీసీఎల్‌కు దక్కా యి. ఖమ్మం జిల్లా మధిరలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు హాజరైన ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ఈ సర్టిఫికెట్లను ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డికి అందజేశారు. విద్యుత్ పంపిణీ కార్యకలాపాలు, సబ్‌స్టేషన్ల నిర్వహణ, నిర్మాణాల్లో అత్యుత్తమ నాణ్యతకు గుర్తింపుగా ఐఎస్ఓ 9001:2015 క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సర్టిఫికెట్ దక్కిందని భట్టి తెలిపారు. అలాగే, ఉద్యోగుల భద్రతకు తీసుకుంటున్న సురక్షా ప్రమాణా లను గుర్తిస్తూ ఐఎస్ఓ 45001:2018 ఆక్యుపే షనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సర్టిఫికె ట్ జారీ అయిందన్నారు. ఈ సర్టిఫికెట్లను హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జారీ చేయగా, తెలంగాణలో మొదటిసారి ఎన్పీడీసీఎల్ సంస్థకు దక్కడం విద్యుత్ రంగంలో మైలురాయిగా నిలుస్తుందని భట్టి తెలిపారు.

# భూమి భుక్తి ఈ దేశ విముక్తి కోసం అమరులైన విప్లవకారులకు జోహార్లు.

న్యూ డెమోక్రసీ నేత గౌని పిలుపు.

**కొత్తగూడెం నవంబర్ 1 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు;** భూమి భుక్తి ఈ దేశ విముక్తికై అసువులు బాసిన అమరవీరులకి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి ఆశయాల సాధనకై పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఐఎఫ్టియు కార్యాలయం నందు అమరవీరుల సంతాప సభ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం డివిజన్ నాయకులు యన్ సంజీవ్ అధ్యక్షతన జరిగింది. నవంబర్ 1 నుండి 9 వరకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో జరిగిన అమరవీరుల సంతాప సభలో గౌని నాగేశ్వరావు మాట్లాడుతూ చంద్ర పుల్లారెడ్డి డివి, తరిమెల నాగిరెడ్డి సత్యనారాయణ సింగ్ చార్ మజుందార్ వెంకయ్య పైల వాసుదేవరావు పోట్ల రామ నరసయ్య జెసిఎస్ ప్రసాద్ మాదాల నారాయణస్వామి అరుణోదయ రామారావు బాటన్న లింగన్న శాంతి అక్క నంబాల కేశవరావు లాంటి ఎందరో అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలని ఈ విప్లవోద్యమంలో అర్పించారని వారు



అన్నారు.అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని వీరి ఆదర్శం అనుసారనీయమైనదని ఈ అమరులు చూపిన బాట భారత ప్రజల విముక్తి బాట. ఈ వీరపుత్రుల ఆశయం మహోన్నతమైనదని అమరవీరుల ఆశయమైన నూతన ప్రజాస్వామ్య విప్లవం విజయవంతం అయ్యే వరకు తెగించి పోరాడడం తప్ప మరో మార్గం లేదు అని ఆయన పిలుపునిచ్చారు. నేడు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కంగార్ పేరుతో ఆదివాసీల హరణం సాగిస్తుంది ఆదివాసీలను



అడుగుల నుంచి గెంటివేయడం జరుగుతుందని అన్నారు.ముందుగా అమరవీరులకు సంతాపం తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియుజిల్లా కార్యదర్శి జె సీతారామయ్య, ఏరియా కార్యదర్శి ఎన్ సంజీవ్ , ఏరియా మండల పట్టణ నాయకులు శరత్ నాగలక్ష్మి రాధ కృష్ణ అశోక్ రామన్న విజయ్ శ్రీను చందర్ వెంకన్న నిర్మల కరుణ సాద తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలకై ఎస్ఎఫ్ఐ భిక్షాటన

స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేసేంతవరకు పోరాడుతాం.

కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్

**కోట అయోధ్య జిల్లా ప్రతినిధి పోరు తెలంగాణ /నల్లగొండ:–** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ విడుదల చేయాలని పట్టణంలో భిక్షాటన నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 8 150 కోట్ల స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్మెంటు విడుదల చేయకపోవడంతో ఎస్సీ ఎస్టీ, బీసీ పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని చెప్పి ప్రజాపాలనంటూనే పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్షిప్ల ఫీజు నెంబర్స్ మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. విద్యార్థులుఉన్నత చదువులకు పోవాలంటే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ రాకపోవడంతో కళాశాల యజమాన్యాలు విద్యార్థులకు టీసీలు, సర్టిఫికెట్ ,మెమోలు ఇవ్వడానికే ఫీజు కడితేనే సర్టిఫికెట్లను ఇస్తామంటూ విద్యార్థులను నిబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో విపరీతమైన వర్షాలతో పంటలు చేతికి రాక ఒకపక్క రైతులు అనేక ఇబ్బందులు



పడుతుంటే పుండు మీద కారం చల్లినట్టు ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల తల్లిదండ్రులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన ఆలోచించి బకాయిలో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు చదువులు ముందుకు పోవడం కోసం ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు నవంబర్ 3 నుంచి కళాశాలలో నిరవధికంగా బంద్ చేస్తామంటూ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని దీనివల్ల పేద మధ్యతరగతి చదువుల పైన



భారంపడే విధంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు విద్యాశాఖ మంత్రిగా ఉండి విద్యావస్థను నిర్వీర్యం చేస్తూ కనీసం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల పై జాప్యం చేయడం దుర్మార్గం అన్నారు. భవిష్యత్తులో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుంటే విద్యార్థులందరినీ కూడగట్టి బలమైన సమరశీల పోరాటాలకు విద్యార్థిలో సిద్ధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.ఏ సైఫ్, మారుపాక కిరణ్,నవదీప్ , ఆదిల్ చైతు వెంకట్,లి చరణ్, వరుణ్, సాయి వెంకట్,అఖిల్ మహేష్ , శివ,కార్తీక్ సంపత్ , తదితరులు పాల్గొన్నారు

# ఓదెల మోడల్ స్కూల్ విద్యార్థికి బంగారు పతకం



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి;** పెద్దపల్లి జిల్లా నవంబర్ 1 శుక్రవారం నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ అండర్ 19 విభాగంలో ఓదెల మండలం కనగర్తి గ్రామ నివాసి మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని వేల్పుల అక్షయ బంగారు పతకం సాధించి వరంగల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనది. జిల్లా స్థాయిలో బంగారు పతకం సాధించిన అక్షయ ను ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్, పి ఈ టి కుమారస్వామి పూల బోకే అందించి అభినందనలు తెలిపారు

# మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.

సమాచార హక్కు చట్టం దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్.




**పోరు తెలంగాణ దుగ్గొండి**; వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం లో మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతుల పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించి తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని దుగ్గొండి సమాచార హక్కు చట్టం మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్ ఒక ప్రకటనలో కోరారు. అలాగే తీవ్ర వర్షాలకు గోడలు కూలి ఇండ్లు ధ్వంసమైన వారికి కూడా ఆర్థిక సాయం అందించాలని ఆయన కోరారు.

# భగీరథ పైప్ లైన్ కు మరమ్మత్తులు చేయండి.

ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పణ.





**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా;** భీమారం మండల కేంద్రంలోని భగీరథ వాటర్ పైప్ లైన్ కు మరమ్మత్తులు చేయాలని ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఎన్ హెచ్ 16 కు ఆనుకొని ఆవడం క్రాస్ రోడ్ దగ్గర రహదారి మధ్యలో గత కొన్ని రోజులుగా భగీరథ వాటర్ పైప్ లైన్ లీక్ అయి నీరు మొత్తం రోడ్ మీదకు రావడం వలన వాహనదారులకు బాటసారులకు ఇబ్బంది కలగడమే కాకుండా త్రాగు నీరు కలిశితం జరుగుతుంది. కావున ఈ సమస్యను అతి త్వరగా పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు, ఈ సమస్య గురించి ఎంపీడీవో మధుసూదన్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్ లతో ఫోన్ లో తెలిపామని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వేముల శ్రీకాంత్ గౌడ్, మండల నాయకులు అత్కూరి రాము, యువ నాయకులు సుంకరి గోపాల్,కుమ్రే బబ్లు,రేషవేణి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మహాపడిపూజ.

మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్.



**పోరు తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 01;** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ కాలనీలో బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు తులసి రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు అమీన్పూర్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు మల్లేష్, కొల్లూరు చంద్రకళ గోపాల్, సీనియర్ నాయకులు తల్లారి రాములు, నల్ల రవీందర్ రెడ్డి, కొల్లూరు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బంతిపూలతో రైతు కు బతుకుదెరువు



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి;**పెద్దపెల్లి జిల్లా నవంబర్ 1 ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన కొల్లూరి రాయమల్లు తనకున్న ఎకరం వ్యవసాయ భూమిలో తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం రెండు రకాల బంతిపూల తోట సాగు చేస్తున్నారు బతుకమ్మ దసరా దీపావళి పండుగలకు క్వింటాల్ వరకు బంతిపూలు అమ్మకం జరిగిందని అన్నారు బంతిపూల తోట సాగు లాభాల బాటలో రైతుకు అధిక దిగుబడితో లాబ సాటిగా మారింది బంతిపూలను హోల్ సెల్ ధరలతో పెద్దపల్లి గోదావరిఖని మార్కెట్లో కిలో 80 రూపాయల చొప్పున అమ్ముతామని రైతు తెలిపారు . రోడ్డు పక్కన ఉన్న బంతిపూల తోట వాహన దారుణదారులకు ఎంత ఆకర్షణీయంగా కనబడుతుంది. ఈ చిత్రం పోరు తెలంగాణ ప్రతినిధి కెమెరాకు చిక్కింది.

# బాల్కొండ మండల కేంద్రంలో ఉచిత గాలి కుంటు నివారణ టీకాల పంపిణీ




**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)** పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ బాల్కొండ మండలంలో శనివారం రోజు బాల్కొండ గ్రామంలోని ఆర్మూర్ గల్లీలో ఉచిత గాలికుంటూ నివారణ టీకాల కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఇందులో భాగంగా 182 పశువులకు (ఆవులు మరియు గేదెలు) ఉచిత గాలికుంటు టీకాలు చేయటం జరిగింది.ఈ కార్యక్రమాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా, రోహిత్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేయటం జరిగింది. మరియు పాడి రైతులకు గాలి కుంటు వ్యాధి పట్ల తగు సూచనలు ఇస్తూ అవగాహన కల్పించటం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోతలింగం, గంగారం,రాజన్న, శ్రీనివాస్ మరియు పశుసంవర్ధక శాఖ సిబ్బంది డాక్టర్ డా. గౌతమ్ రాజు,డా. ఉజ్వల, ప్రవీణ్ ఎల్ ఎస్ ఏ, ప్రణీత్ గోపాలమిత్ర, మల్లేశ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు, మరల అనగా 03-11-2025 న బాల్కొండ గ్రామంలోని పోచమ్మ గల్లీ పశువులకు ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని డా. గౌతమ్ రాజు, పశువైద్య అధికారి, బాల్కొండ వారు తెలిపారు,

# ఏకాదశి సందర్భంగా శివయ్యకు లక్ష పుష్పాలతో పుష్పార్చన.

బీరంగూడ శివాలయంలో.





**పోరు తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 01;** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీకమాస ఏకాదశి సందర్భంగా స్వామివారికి లక్ష పుష్పార్చన కార్యక్రమం శనివారం వైభవంగా నిర్వహించారు.ఏకాదశి పర్వదినం సందర్భంగా తెల్లవారుజామున నుండి అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, అనంతరం భక్తుల సమక్షంలో స్వామివారికి లక్ష పుష్పాలతో పూజలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో నిండిపోయి,భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.ఈవో శశిధర్, చైర్మన్ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారని ఆలయ అధికారులు తెలిపారు.చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, “కార్తీకమాసం ఎంతో పవిత్రమైనది. ఏకాదశి రోజున స్వామివారికి లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది,” అని పేర్కొన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ, వచ్చే బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు, దీపోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అవసరమైన ఏర్పాట్లు చేసినట్టు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రహ్లాద్, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్‌ను సన్మానించిన ఆర్ కృష్ణయ్య.



**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా;** హైదరాబాద్ బిసి భవన్ లో రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ని సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీల కోసం కుల సంఘాల కోసం పోరాటాలు చేసి నిరుపేదలకు కరోనా నేపథ్యంలో దాదాపు 25 వేల మందికి పైగా నిత్యవసర సరుకులు ఉచిత హోమియో మందులు మెడికల్ క్యాంప్స్ ఐ క్యాంప్స్ లు పెట్టి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ నిరుపేద మహిళలకు చీరల పంపిణీ అనాధలకు అన్నదాన కార్యక్రమాలు చేసి సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ పొందిన మంచి మనసున్న వ్యక్తి అని అన్నారు.అనంతరం డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ను అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానం చేశారు అనంతరం కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ నామీద ఇంత అభిమానం చూపిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీసీ బిడ్డల జాతిపిత జాతీయ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరిన యువకులు.





**పోరు తెలంగాణ న్యూస్, మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 1:** తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజల బతుకులు మారాలంటే ,తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి రావాలని తెలంగాణ రాజ్యాధికా ర పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ అన్నారు, శనివారం రోజున భీమారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతూ కొన్ని సామాజిక వర్గాలే రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయిస్తూ మిగతా వర్గాలను అణగదొక్కుతున్నాయని, కాబట్టి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు చైతన్యవంతమై రాజ్యాధికారం దిశగా పోరాడాలని అన్నారు, భీమారం మండలానికి చెందిన పలువురు పార్టీలో చేరడంతో వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ, సోషల్ మీడియా కన్వీనర్ మహమ్మద్ లతీఫ్, పాకాల దినకర్, దీపక్, శ్రీపతి సాయికుమార్, పడాల శివతేజ, భీమారం మండల నాయకుల దెబ్బతి శంకర్, తగరం రాజకుమార్, పింగిలి గట్టయ్య, బండి రాజు, కాలువ మధుకర్, సయ్యద్ హకీమ్ పాషా, మీనుగు సతీష్, దండ వేన శ్రీకాంత్, మారం రమేష్ పాల్గొన్నారు

# మోందా తుఫాను వల్ల జరిగిన పంట ఆస్తి నష్టాల వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ సత్య శారదా దేవి







**పోరు తెలంగాణ నెక్కొండ నవంబరు 1:** ఈరోజు మొందా తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు జిల్లాలోని నెక్కొండ మండలం రెడ్ల వాడ, వెంకటాపూర్ గ్రామాల్లో పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు లో నేలకొరిగిన వరి పంట బొప్పాయి పంటలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నెక్కొండ మండలంలోని రెడ్ల వాడలో పాక్షికంగా దెబ్బతిన్న గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ రైతులు అధైర్యపడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. వరదల వల్ల జరిగిన పంట ఆస్తి నష్టాల వివరాలను వెంటనే నమోదు చేసి సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. నెక్కొండ మండలం వెంకటపూర్ గ్రామంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారిని కలెక్టర్ పరిశీలించారు. రెడ్లవాడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అందిస్తున్న సేవలను సేవలపై ఆరా తీశారు. ఇప్పటివరకు గ్రామంలో చేసిన ఫీవర్ సర్వే పై వైద్యాధికారులు అడిగి తెలుసుకున్నారు. వర్షాల వల్ల ప్రబలే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా రోడ్ల భవనాల అధికారి రాజేందర్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బాలికల వసతి గృహంలో దుప్పట్లు పంపిణీ చేసిన కళాశాల ప్రిన్సిపాల్



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)**బాల్కొండ మండలంలోని ప్రభుత్వ మహిళా బాలికల వసతి గృహంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రజియుద్దీన్ అస్లాం విద్యార్థులు చలికి బాధపడుతున్న విషయం తెలుసుకొని తనకు తోచిన సహాయంగా విద్యార్థులకు బ్లాంకెట్స్ ను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెహమాన్, శ్రీనివాస్.,మురళి, యశస్విని, తదితరులు పాల్గొన్నారు, ప్రిన్సిపాల్ కు హాస్టల్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్త పరిచారు,

# జాబ్ కార్డులకు ఈకెవైసి తప్పనిసరి...

-పంచాయతీ కార్యదర్శి

భీమ్ రావు



**పోరు తెలంగాణ జన్నారం (ప్రతినిధి శరత్) నవంబర్ 01;** మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ జాబ్ కార్డుల ఈకెవైసి పూర్తి చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి భీమ్ రావు మాట్లాడుతూ.... గ్రామంలో జాబ్ కార్డు కలిగి ఉన్నవారు తప్పనిసరిగా ఈకెవైసి చేసుకోవాలి అని ఆయన సూచించారు.లేనియెడల జాబ్ కార్డు పూర్తిగా రద్దు అయ్యే అవకాశం ఉందని తెలిపారు.ఖాతాలో డబ్బులు జమ కావని ఆయన గ్రామ ప్రజలకు స్పష్టం చేశారు. ఈ విషయంలో జాబ్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు...

# స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే ని కలిసిన బూర్గంపహాడ్ కాంగ్రెస్ శ్రేణులు



**బూర్గంపాడు నవంబర్ 1 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు;** "బూర్గంపహాడ్ పంచాయతీ పరిధిలో" స్థానికంగా నెలకొన్న పలు అభివృద్ధి, ప్రజా సమస్యలపై మణుగూరు వేదికగా శాసనసభ్యులు.ప్రజాసేవకులు "శ్రీ పాయం వెంకటేశ్వర్లు ని"శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి, సమస్యలను వివరిస్తూ, సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కాంగ్రెస్ శ్రేణులు అందించారు బూర్గంపహాడ్ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు భజన్ సతీష్ అడ్వకేట్ భజన ప్రసాద్ పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాల్కొండలో డెస్క్ బెంచీలు విరాళంగా అందించిన పారిశ్రామిక వేత్త



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాల్కొండలో కొత్తగా ఏర్పడిన కళాశాల సదుపాయాల్లో భాగంగా 25 డ్యూయల్ డెస్క్ బెంచీలను విరాళంగా అందించిన దయానంద ట్రస్ట్ వ్యవస్థాపకులు దయానంద రెడ్డి కి బాల్కొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరపున ప్రిన్సిపాల్ డా.వై. వేణు ప్రసాద్, మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రజీయుద్దీన్ అస్లాం,మరియు గ్రామ అభివృద్ధి కమిటీ నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# నూతన కళాశాల భవన నిర్మాణం కొరకు స్థల పరిశీలన



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)** బాల్కొండ మండలంలోని నూతన కళాశాల భవన నిర్మాణం కొరకు శనివారం రోజున బాల్కొండ తహసిల్దార్ ఆర్. శ్రీనివాస్ ఆదేశానుసారం సర్వేయర్ శివకుమార్ మరియు కళాశాల ప్రిన్సిపల్, గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మరియు బాల్కొండ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. నూతనంగా ఏర్పడిన కళాశాల కావడం వల్ల సదుపాయాల గురించి దాతలు ఇంకా ఎవరైనా ఇతోదికంగా ముందుకు వచ్చి కళాశాల అభివృద్ధిలో భాగస్తులు కావాలని ప్రిన్సిపల్ పేర్కొన్నారు,

# కలెక్టర్ ఆదేశాలతో విచారణకు వచ్చిన అధికారులు



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ నవంబర్ 2 :-** బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గంలోని నకాష్ గల్లీలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలో క్రీడా కారులకు మరియు సమీపంలోని శ్రీ నిమిషాంబ దేవి ఆలయం భక్తులకు తీవ్ర నీటి ఏద్దది ఉన్నందున జిల్లా కలెక్టర్ కు ఫర్యాదు చేయగా శుక్రవారం రోజు డివిజనల్ ఇంజనీర్ మరియు బాల్కొండ ప్రాంత అసిస్టెంట్ ఇంజనీర్ బాగుల వెంకటేష్ బాల్కొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి జి. రజనీకాంత్ రెడ్డి బాల్కొండకు వచ్చి విచారణ చేసారు. బాల్కొండ మండల కేంద్రంలోని నకాష్ గల్లిలో క్రీడా ప్రాంగణంలో క్రీడా కారులకు (24) గంటల పాటు త్రాగునీటీ కోసం బోర్ భావితో పాటు మినీ వాటర్ ట్యాంక్ అవసరం ఉందని అక్టోబర్ 27 తేదీన ప్రజా వాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించి విచారణ చేయగా నకాష్ సంఘానికి చెందిన బి.ఆర్. నరసింగ్ రావు, బి. నరేష్ మంచినీటి సమస్యను ఇంజనీరింగ్ అధికారులకు నీటి ఏద్దడి గురించి వివరించారు. తెలంగాణలో మిషన్ భగీరత పథకం వచ్చిన తర్వాత బోర్ వెల్ వేయడం లేదని క్రీడా కారులకు, స్థానిక ప్రజలకు (24) గంటల పాటు మంచినీరు కావాలంటే స్థానిక శాసనసభ్యులు లేదా పార్లమెంట్ సభ్యులను విజ్ఞప్తులు చేసుకుంటే వారి ప్రత్యేక నిధులతో బోర్ వెల్ తో పాటు మినీ వాటర్ ట్యాంక్ అవుతుందని విచారణ అధికారులు వివరించారు,

# తెలంగాణ మేధావులు ఎటువైపు?



ఉమ్మడి ఏపీలో తెలంగాణ గోస అందరినీ కదిలించింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే గానీ ఈ బాధలు తీరవని అన్ని వర్గాలు భావించాయి. అందుకే, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, మేధావి, ఉద్యోగ, ప్రజా సమూహాలు తెలంగాణ సాధన కోసం ఒక్కటయ్యాయి. అయితే ఇదంతా కేసీఆర్ ముందుపడిన తర్వాతే. ఈ సకలజనుల ఐక్యతను పిడికిలిలా ధరించి ఉద్యమాన్ని ముందుకు నడిపింది కూడా ఆయనే. ఎన్నేండ్లు, ఎన్ని ఆందోళనలను చేపట్టినా రాజకీయంగా ఎదుర్కొంటే తప్ప రాష్ట్రం సిద్ధించదన్న సంకల్పంతో కేసీఆర్ నాడు తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేశారు. సుదీర్ఘ కాల ఉద్యమానికి తన రాజకీయ చతురతను జోడించి స్వరాష్ట్రం కల సాకారమయ్యేందుకు ఆయన కృషిచేశారు. ఉద్యమకాలంలో రాజకీయ శక్తులు ఎన్నికల సమరం ద్వారా చట్టసభల్లో ప్రజల కాంక్షను వినిపించగా, మిగతా వర్గాలు జాయింట్ యాక్షన్ కమిటీలుగా ఏర్పడి పాలకులపై ఒత్తిడిని పెంచాయి. మొత్తం కళలన్నీ తెలంగాణ గానం చేశాయి. తెలంగాణ ధూం ధాం, రచయితల వేదికలు ప్రజలను ఒక్క తాటిపైకి రప్పించాయి. తెలంగాణ ఉద్యోగ సంఘాల నాయకులు తెగించి 'జై తెలంగాణ' అన్నారు. యువత, విద్యార్థులు ఆత్మత్యాగాలకు సిద్ధపడ్డారు. మేధావి వర్గం తమ తమ భావజాల రేఖలు దాటి తెలంగాణ చరిత్రను, అస్తిత్వాన్ని తెలుపుతూ రాష్ట్ర ఆవశ్యకతను గట్టిగా వినిపించింది. మేధావులు పత్రికల్లో వరుసగా వ్యాసాలు రాస్తూ, టీవీ ఛానళ్ల చర్చల్లో పాల్గొంటూ, వేదికలపై ప్రసంగాలు చేస్తూ వాస్తవిక పరిస్థితులను ప్రపంచం ముందుంచారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ కూడా సకలజనుల సమ్మె, మిలియన్ మార్చ్ లాంటి నిరసన కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. అప్పటి వరకు వీరందరి ఆకాంక్ష ఒక్కటే.. 'తెలంగాణ రావాలె, ప్రజల బతుకులు మారాలె' అని తప్ప సొంత లాభం, పదవుల కాంక్ష వారికి లేదు. విద్యార్థి, ఉద్యోగ దశల్లో కమ్యూనిస్టు భావజాలానికి కట్టుబడి అప్పటికే పలు సామాజిక సమస్యలపై పోరాడుతున్నవారు ఈ మేధావి వర్గంలో ఎక్కువగా ఉన్నారు. అంతవరకు వారిది ప్రజాపక్ష, ప్రతిపక్ష పాత్రనే. ప్రభుత్వాలను నిలదీయడమే తప్ప పాలనలో పాలుపంచుకోలేదు. పాలకులవైపు ఉండటమంటే ప్రజలకు దూరమవడమే అనే భావన కూడా ఉండేది. ప్రగతిశీల ఉద్యమ నేపథ్యంతో ప్రభుత్వ సత్కారాలను సైతం ఎందరో తిరస్కరించేవారు. తెలంగాణ వచ్చాక ఈ మేధావి వర్గంలో చాలామందికి ప్రభుత్వ పదవుల్లో, పాలక మండళ్లలో అవకాశాలు లభించాయి. దొరికినవారు ప్రభుత్వ విధుల్లో సంతోషంగా తమ పాత్రలను పోషించారు. హోదాల వల్ల వారికెంతో సంతృప్తి కూడా దక్కింది. ఊహించని పదవులను కట్టబెట్టిన కేసీఆర్‌కు దండాలు పెట్టారు. పదేండ్ల కేసీఆర్ పాలనను సమర్థిస్తూ, ఆయన ప్రవేశపెట్టిన పథకాలను కీర్తిస్తూ మాట్లాడారు. పత్రికల్లో వ్యాసాలు రాశారు. కొందరు పుస్తకాలు రాశారు. ప్రభుత్వంపై వచ్చే విమర్శలను తిప్పికొట్టారు. ఈ క్రమంలో తమ పూర్వాశ్రమపు కమ్యూనిస్టు భావజాలాన్ని తుడిచేసుకున్నారు. ప్రభుత్వ వాహనం, లక్షల్లో వేతనం, నలుగురిలో గొప్పతనం కొత్త మైకాన్ని ఇచ్చాయి. అధికారం ఇచ్చిన కొత్త రుచులు ఇష్టంగా మారాయి. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చాక గత పాలకుల వద్ద గౌరవం, హోదాలు దక్కనివారిని కాంగ్రెస్ పార్టీ చేరదీయడం మొదలుపెట్టింది. అది ఓ రాజకీయ ఎత్తుగడ. అందులో భాగంగానే అందెశ్రీని కాంగ్రెస్ అక్కున చేర్చుకుంది. కోదండరాం ఎమ్మెల్సీ అయ్యారు. ఇందులో ఎవరినీ తప్పుబట్టాల్సిన అవసరం లేదు. పెట్టే అమ్మను వదులుకొమ్మని ఎవరూ చెప్పరు. అయితే, కేసీఆర్ పాలనను విమర్శించినవారిలో రెండు రకాల వారున్నారు. కొందరేమో పదవులకు ఆశపడి, ఇవ్వని కారణంగా విమర్శించినవారు, మరికొందరేమో తమ సహజ ప్రవృత్తితో విమర్శించినవారు. ప్రస్తుత ముఖ్యమంత్రి మొదటి రకాన్ని సంతృప్తిపరచి కేసీఆర్‌పై వారు విరుచుకుపడేలా వారిని తయారు చేసుకుంటున్నారు. వీరిలో రచయితలు, జర్నలిస్టులు, కళాకారులు ఉన్నారు. తెలంగాణ వచ్చిందనే తృప్తి కన్నా కేసీఆర్ తమకు ఏ పదవి ఇవ్వలేదన్న కసి వారి విమర్శల్లో కనబడుతుంది. అదంతా వారి వ్యక్తిగతం. కేసీఆర్ హయాంలో ఎందరో రచయితలు, మేధావులు పదవులు పొందారు. వారి పదవీకాలం కూడా పూర్తయింది. కొందరికి తిరిగి పదవులు దక్కాయి, కొందరికి దక్కలేదు. దక్కనివారిలో కొందరు వెంటనే విమర్శాపర్వం ఎత్తుకున్నారు. కొందరేమో మరో అవకాశం కోసం ఆశగా ఎదురుచూస్తున్న సమయంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. తప్పనిసరి పరిస్థితుల్లో అకాడమీ, కార్పొరేషన్లకు పెద్దలుగా ఉన్నవారు రాజీనామా చేయక తప్పలేదు. బీఆర్ఎస్ తిరిగి గెలిస్తే వీరి పదవులకు ఢోకా ఉండేది కాదు. కేసీఆర్ వీళ్లను కావాలని దూరం చేసుకోలేదు. ఈ లెక్కన పదవులు దక్కినవారైనా అన్నివేళలా కేసీఆర్‌కు అనుయాయులుగా ఉండాలి. తెలంగాణ వచ్చాక పదవులు వద్దనుకొన్నవారిని ఏమనలేం. పదవులు దక్కనివారిని కూడా తప్పుబట్టలేం. కానీ, తెలంగాణ రాకతో కేసీఆర్ హయాంలో పదవులు, గౌరవాలు పొందినవారు కాంగ్రెస్ పంచన చేరడమే ఆక్షేపణీయం. నిజానికి, బీఆర్ఎస్ హయాంలో పదవుల్లో ఉన్నవారు కేసీఆర్, రేవంత్ పాలనల మధ్య వ్యత్యాసాలపై, మంచి చెడులపై బహిరంగంగా మాట్లాడాలి. కానీ, చాలామంది వ్యూహాత్మకంగా మౌనంగా ఉంటున్నారు. హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైనా నోరెత్త డం లేదు. రేవంత్‌రెడ్డి చేపడుతున్న తెలంగాణ చిహ్నాల మార్పుపై మాట్లాడటం లేదు. తెలంగాణ తల్లిని అప్పుడు మెచ్చుకున్న నోళ్లే ఇప్పుడు కొత్త విగ్రహాన్ని కూడా మెచ్చుకోవడం విడ్డూరం. ఇదే అదనుగా ముఖ్యమంత్రి ఒక్కొక్కరిని చేరదీసి తమవైపు తిప్పుకొంటున్నారు. ఇప్పుడు భావజాలాలు ఉత్త ముచ్చట్లే. కాంగ్రెస్ చరిత్ర కూడా అవసరం లేదు. ప్రజా యుద్ధనౌక బిడ్డకు కాంగ్రెస్ ఇచ్చిన పదవే ముఖ్యం. విప్లవ సాంస్కృతిక సంస్థ సారథి కాంగ్రెస్ మంత్రితో వేదిక పంచుకుంటారు. కవులు, కళాకారులకు దక్కే సత్కారాలు వారి హక్కు. అయితే ఎవరు ఇస్తే వారి భజన చేయడం వారికి శోభనివ్వదు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎప్పుడూ ప్రతిపక్షంగా, ప్రజాపక్షంగా ఉండే తెలంగాణ రచయితలు, కళాకారులు, మేధావుల సంఖ్య తగ్గిపోతున్నది. ఇది తెలంగాణ స్ఫూర్తికి విరుద్ధం.

# శివ శివా ఏమిటీ దారుణం?



రాజకీయ కక్ష సాధింపులతోనే ఏడాది గడిపిన కాంగ్రెస్ పాలకులు, పాలనను గాలికి వదిలేశారు. దీంతో రాష్ట్రంలో అన్నిరంగాలూ సమస్యలతో నీల్గుతున్నాయి. రేవంత్ సర్కారు నిర్లక్ష్యానికి వేములవాడ ఆలయ కోడెల అక్రమ తరలింపు తాజా ఉదాహరణ. దక్షిణకాశీగా పేరుపొందిన వేములవాడ క్షేత్రంలో కొలువైన రాజరాజేశ్వరస్వామిని భక్తులు అభిమానంతో 'ఎములాడ రాజన్న'గా పిలుచుకుంటారు. పేదల దేవుడైన రాజన్నకు కోడెను కట్టేసే సంప్రదాయం అనాదిగా వస్తున్నది. శివుడి వాహనం నంది కనుక రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో (ముఖ్యంగా రైతులు) కోల్లాగెలను తెచ్చి, రాజన్న సన్నిధిలో కట్టేసి వెళ్తారు. ఇలా కోడెల సంఖ్య ఏటికేడు పెరిగిపోతుండటంతో ఆలయాధికారులు వాటిని గుర్తింపు పొందిన గోశాలలకు, రైతులకు అందజేసేవారు. ఈ విధానం అక్రమార్కులకు ఆయుధంగా మారింది. అంతే వాటిని పక్కదారి పట్టించడం వారికి షరామామూలైంది. తప్పుడు పత్రాలు, తప్పుడు లెక్కలతో కోడెలు పక్కదారి పట్టడం, ఆలయ సిబ్బందే అక్రమార్కులకు సహకరించడం మరీ దారుణం. కాంగ్రెస్ అధికారం చేపట్టిన ఈ ఏడాది కాలంలో ఇలాంటి అక్రమాలు వెలుగుచూస్తూనే ఉన్నాయి. ఈ సమస్య నుంచి భక్తులను పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వం కోడెలను రైతులకే ఇవ్వాలనే నాటకాన్ని తెరపైకి తీసుకు వచ్చింది. ఇందుకోసం ఓ కమిటీ వేయడం, ఆ కమిటీ నామ మాత్రంగా వ్యవహరించడంతో ఈ నిబంధన నిర్వీర్యమైపోయింది. అయితే ఈ వివాదంలో ఓ మంత్రి పేరు తెరమీదకు రావడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. ఆ మంత్రి సిఫారసు మేరకే కోడెల కేటాయింపు జరిగినట్టు వార్తలు సైతం వెలుగుచూశాయి. నిందితులు బినామీ పేర్లతో కోడెలను సేకరించి, ఆ తర్వాత కబేళాకు అమ్మేస్తుండటం దిగ్భ్రాంతి కలిగిస్తున్నది. ఈ గోల్‌మాల్‌పై సదరు మంత్రి సొంత జిల్లా వరంగల్‌లోని గీసుగొండలో కేసు నమోదు కావడమే అందుకు నిదర్శనం. ఈ ఘటనలో పోలీసులు ముగ్గురినీ అరెస్టు చేశారు. ఈ నిందితులు నకిలీ గోశాలలను సృష్టించడమే కాకుండా, రైతుల పేరిట పశువులను కబేళాలకు తరలించడం భక్తులను విస్మయ పరుస్తున్న విషయం. ఈ తతంగాన్ని ప్రభుత్వ యంత్రాంగం చూసీచూడనట్టుగా వ్యవహరించడం నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. కోడెల సంరక్షణా బాధ్యతలను చూసుకోవాల్సిన ప్రభుత్వం, అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడమే కాకుండా తాజా ఘటనలపై ప్రశ్నిస్తే జవాబులు చెప్పలేక నీళ్లు నములుతుండటం గమనార్హం. అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకునే ఉద్దేశం వారిలో ఏ కోశా నా కనిపించడం లేదు. విషయం బయటపడటంతో ఈ వ్యవహారాన్ని మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలూ చేస్తున్నారు. తనపై వచ్చిన ఆరోపణలకు జవాబు చెప్పకుండా సదరు మంత్రి తప్పించుకోచూడటం, విషయాన్ని బయటపెట్టిన సమాచార సాధనాలపై పోలీసులకు ఫిర్యాదు చేయడం విచిత్రం. ఏదేమైనప్పటికీ కోడెల తరలింపు వెనుక ఉన్న నిజానిజాలు బయటకురావాల్సి ఉన్నది. ప్రభుత్వం నిష్పాక్షికంగా దర్యాప్తు జరిపించి బాధ్యులను వెంటనే శిక్షించాలి. తద్వారా భక్తుల విశ్వాసాల పట్ల తమకు ఏపాటి గౌరవం ఉన్నదో చాటుకోవాలి.

# భగవంతుడు సహాయం చేసే వ్యక్తుల్లో ఉంటాడు

ఎంఈఓ ఉట్కూరి సుధాకర్ రెడ్డి

ఆర్థికంగా ఉన్నవారు పేదవారిని ఆదుకోవాలి...

గాంధీజీ ఫౌండేషన్ సేవలు అమోఘం

23వ నెల నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన గాంధీజీ ఫౌండేషన్



**పోరు తెలంగాణ/ చండూరు:-** రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శనివారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 23 వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా చండూరు ఎంఈఓ ఉట్కూరి సుధాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ భగవంతుడు ఎవరికీ ప్రత్యక్షంగా కనపడడని, సహాయం చేసే వ్యక్తులలోనే భగవంతుడు ఉంటాడని అన్నారు. సమాజంలో చాలామందికి డబ్బులు ఉంటాయని, దానం చేసే గుణం చాలా తక్కువ మందికి ఉంటుందని, ఏదో ఒక నెల కాకుండా 23 నెలల నుండి ప్రతి నెల ఒకటవ తేదీన 30 మందికి నిత్యవసర సరుకులు పంచడం అభినందనీయమని అన్నారు. పనిచేయడానికి శక్తి లేకుండా కుమారులు, కూతుళ్లు లేని ఒంటరి మహిళలే ఎక్కువ మంది కనబడుతున్నారన్నారు. చిన్న వయసులోనే ఇంత పెద్ద దయాగుణం కోడి శ్రీనివాసులుకు ఉండడం అభినందనీయమని అన్నారు. తల్లి గర్భం నుండి వచ్చేటప్పుడు ఏమి తీసుకునిరామని, మరణించినప్పుడు ఏమి తీసుకపోమని, ఆర్థికంగా ఉన్నవారు ఇటువంటి సమాజ సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మా ఫౌండేషన్ 23 నెలలుగా 7,00,000 రూపాయల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను, వేసవికాలంలో చలివేంద్రాన్ని, చనిపోయిన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని చేస్తూ వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.



# పెట్టుబడుల వరద



డాటా సెంటర్లలోకి రెండేండ్లలో 100 బిలియన్ డాలర్లు: సీబీఆర్ఈ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14: పెట్టుబడులను ఆకర్శించడంలో డాటా సెంటర్లు దూసుకుపోతున్నాయి. 2027 నాటికి డాటా సెంటర్ల విభాగంలోకి 100 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్నదని సీబీఆర్ఈ అంచనావేస్తున్నది. అలాగే డాటా సెంటర్ల కెపాసిటీ 2070 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపింది. ప్రస్తుతం 1,255 మెగావాట్ల స్థాయిలో ఉన్న డాటా సెంటర్ల సామర్థ్యం..ఈ ఏడాది చివరినాటికి 1,600 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపింది. గడిచిన ఆరేండ్లలో 60 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్శించిన దేశీయ డాటా సెంటర్ల విభాగం..వచ్చే మూడేండ్లలో 100 బిలియన్ డాలర్లకు చేరుకోనున్నదని సీబీఆర్ఈ సౌత్ ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ప్రస్తుతం 19 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో డాటా సెంటర్లు నిర్వహిస్తుండగా, వచ్చే ఏడాది చివరినాటికి ఇది 31 మిలియన్ చదరపు అడుగులకు చేరుకునే అవకాశం ఉన్నదని పేర్కొంది. అలాగే 475 మెగావాట్ల డాటా సెంటర్లు నిర్మాణ దశలో ఉన్నాయని, వచ్చే కొన్ని నెలల్లో ఇవి అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపింది. బీఎఫ్ఎస్ఐ, టెక్నాలజీ, టెలికం రంగాల నుంచి డాటా సెంటర్లకు డిమాండ్ ఉంటుందని తెలిపింది.

### అంతర్జాతీయ సంస్థలు కూడా..

దేశీయ డాటా సెంటర్లలోకి అంతర్జాతీయ సంస్థలు భారీగా పెట్టుబడులు పెట్టాయి. వీటితోపాటు రియల్ ఎస్టేట్ డెవలపర్లు, ప్రైవేట్ ఈక్విటీ ఫండ్లు కూడా భారీగా నిధులుచొప్పించడానికి సిద్ధమవుతున్నాయి. డాటా సెంటర్ల నిర్వహణలో ముంబై తొలిస్థానం నిలిచింది. ఆ తర్వాతి క్రమంలో చెన్నై, ఢిల్లీ-ఎన్సీఆర్, బెంగళూరులు ఉన్నాయి.

## టాప్-5 సంస్థల ఎం-క్యాప్ రూ.1.13 లక్షల కోట్లు వృద్ధి భారీగా లబ్ధి పొందిన భారతీ ఎయిర్‌టెల్




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో టాప్-10 సంస్థల్లో ఐదు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,13,117.17 కోట్లు వృద్ధి చెందింది. భారతీ ఎయిర్‌టెల్ భారీగా లబ్ధి పొందగా, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ఐసీ నష్టపోయాయి. గతవారం బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 623.07 పాయింట్లు, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 90.5 పాయింట్లు వృద్ధి చెందాయి. భారతీ ఎయిర్ టెల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.47,836.6 కోట్ల వృద్ధితో రూ.9,57,842.40 కోట్లకు చేరుకున్నది. ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.31,826.97 కోట్లు పెరిగి రూ.8,30,387.10 కోట్లకు చేరుకున్నది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ రూ.11,887.78 కోట్లు పుంజుకుని రూ.14,31,158.06 కోట్ల వద్ద స్థిర పడింది. ఐసీఐసీఐ బ్యాంకు ఎం-క్యాప్ రూ.11,760.8 కోట్ల లబ్ధితో 9,49,306.37 కోట్లకు చేరింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఎం-క్యాప్ రూ.9,805.02 కోట్లు పుంజుకుని రూ.16,18,587.63 కోట్లకు చేరుకున్నది. మరోవైపు, రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.52,031.98 కోట్ల పతనంతో రూ.17,23,144.70 కోట్ల వద్ద నిలిచింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం-క్యాప్ రూ.32,067.73 కోట్ల నష్టంతో రూ.5,89,869.29 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ ఎం-క్యాప్ రూ.22,250.63 కోట్లు పతనమై రూ.5,61,423.08 కోట్లకు చేరుకున్నది. ఎస్బీఐ ఎం-క్యాప్ రూ.2,052.66 కోట్లు, ఐటీసీ ఎం-క్యాప్ రూ.1,376.19 కోట్లు కోల్పోయాయి. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగుతున్నది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎల్ఐసీ, హిందూస్థాన్ యూనీ లివర్, ఎస్బీఐ, ఐటీసీ నిలిచాయి.

# పెట్టుబడుల వరద

డాటా సెంటర్లలోకి రెండేండ్లలో 100 బిలియన్ డాలర్లు: సీబీఆర్ఈ



పెట్టుబడులను ఆకర్శించడంలో డాటా సెంటర్లు దూసుకుపోతున్నాయి. 2027 నాటికి డాటా సెంటర్ల విభాగంలోకి 100 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్నదని సీబీఆర్ఈ అంచనావేస్తున్నది. అలాగే డాటా సెంటర్ల కెపాసిటీ 2070 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపింది. ప్రస్తుతం 1,255 మెగావాట్ల స్థాయిలో ఉన్న డాటా సెంటర్ల సామర్థ్యం..ఈ ఏడాది చివరినాటికి 1,600 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపింది. గడిచిన ఆరేండ్లలో 60 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్శించిన దేశీయ డాటా సెంటర్ల విభాగం..వచ్చే మూడేండ్లలో 100 బిలియన్ డాలర్లకు చేరుకోనున్నదని సీబీఆర్ఈ సౌత్ ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ప్రస్తుతం 19 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో డాటా సెంటర్లు నిర్వహిస్తుండగా, వచ్చే ఏడాది చివరినాటికి ఇది 31 మిలియన్ చదరపు అడుగులకు చేరుకునే అవకాశం ఉన్నదని పేర్కొంది. అలాగే 475 మెగావాట్ల డాటా సెంటర్లు నిర్మాణ దశలో ఉన్నాయని, వచ్చే కొన్ని నెలల్లో ఇవి అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపింది. బీఎఫ్ఎస్ఐ, టెక్నాలజీ, టెలికం రంగాల నుంచి డాటా సెంటర్లకు డిమాండ్ ఉంటుందని తెలిపింది.

### అంతర్జాతీయ సంస్థలు కూడా..

దేశీయ డాటా సెంటర్లలోకి అంతర్జాతీయ సంస్థలు భారీగా పెట్టుబడులు పెట్టాయి. వీటితోపాటు రియల్ ఎస్టేట్ డెవలపర్లు, ప్రైవేట్ ఈక్విటీ ఫండ్లు కూడా భారీగా నిధులుచొప్పించడానికి సిద్ధమవుతున్నాయి. డాటా సెంటర్ల నిర్వహణలో ముంబై తొలిస్థానం నిలిచింది. ఆ తర్వాతి క్రమంలో చెన్నై, ఢిల్లీ-ఎన్సీఆర్, బెంగళూరులు ఉన్నాయి.

# గోల్డ్ ర్యాలీకి బ్రేక్



ఈ ఏడాది జోరుగా పెరిగిన బంగారం ధరలు.. వచ్చే ఏడాదిలో మాత్రం నెమ్మదించవచ్చని చెప్తున్నది ప్రపంచ స్వర్ణ మండలి .మునుపెన్నడూ లేనివిధంగా దేశంలో పసిడి ధర ఈ సంవత్సరం అక్టోబర్‌లో ఆల్‌టైమ్ హైకి చేరిన విషయం తెలిసిందే. తులం 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పుత్తడి రేటు గరిష్ఠంగా రూ.82,400 పలికింది. అయితే అక్టోబర్ ఆఖరుదాకా పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. గత నెలన్నర (45 రోజులు)గా పడుతూ.. లేస్తూ.. సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో డబ్ల్యూజీసీ తాజా అంచనాలు సైతం ప్రస్తుత మార్కెట్ తీరుకు అనుగుణంగానే ఉన్నాయి. కొత్త ఏడాదిలోనూ మార్కెట్ ట్రెండ్ ఇదే రీతిలో ఉండవచ్చన్న అభిప్రాయాన్ని 2025 ఔట్‌లుక్‌లో వ్యక్తం చేసింది.

### 30 శాతానికిపైగానే..

ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు 30 శాతానికిపైగా పుంజుకున్నాయి. సెంట్రల్ బ్యాంకులు, ముఖ్యంగా పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా బంగారం కొనుగోళ్లకు పెద్దపీట వేసింది. ఆర్బీఐ సైతం గోల్డ్ రిజర్వులకు అత్యంత ప్రాధాన్యాన్నిస్తున్న సంగతి విదితమే. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-హమాస్ పోరు, ఫెడ్ రిజర్వ్ ద్రవ్య విధానం వంటివి స్టాక్ మార్కెట్లను కుంగదీశాయి. ఫలితంగా మదుపరులు తమ పెట్టుబడుల రక్షణార్థం ప్రత్యామ్నాయ మార్గమైన పసిడి వైపు చూశారు. దీంతో ఈ ఏడాది గోల్డ్ మార్కెట్‌లో డిమాండ్ ఊహించనివిధంగా పెరిగిపోయింది. ఇది ధరలను పరుగులు పెట్టించింది. మరోవైపు పండుగ సీజన్లు, పెండ్లిళ్ల సీజన్ కొనుగోళ్లు కూడా కలిసొచ్చాయి.

### ఇదీ సంగతి..

బంగారం ధరలు వచ్చే ఏడాది ఈ స్థాయిలో పెరగకపోవచ్చని డబ్ల్యూజీసీ తాజాగా పేర్కొన్నది. జీడీపీ వృద్ధిరేటు, ద్రవ్యోల్బణం వంటి అంశాలు గోల్డ్ మార్కెట్ క్రయవిక్రయాలను ప్రభావితం చేయవచ్చని అంటున్నది. జనవరిలో అమెరికాకు రాబోయే నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు వాణిజ్య యుద్ధాలకు తెర లేపవచ్చన్న ఆందోళనల్ని కనబర్చింది మరి. పరస్పర సుంకాలతో మదుపరులు, కొనుగోలుదారులు మార్కెట్‌కు దూరం కావచ్చని, దీంతో ఆయా దేశాల జీడీపీ, విపణిలో డిమాండ్ పడిపోవచ్చని హెచ్చరించడం గమనార్హం. కానీ ఇప్పటికైతే బంగారం ధరలు అంతర్జాతీయంగా గరిష్ఠ స్థాయిల్లోనే కదలాడుతున్నాయి. ఔన్స్ 2,700 డాలర్ల సమీపంలో ఉన్నది. ఇక గోల్డ్‌మన్ సాచ్స్ గ్రూప్ వచ్చే ఏడాది ఆఖర్లో 3,000 డాలర్లకు పోవచ్చంటున్నది. యూబీఎస్ ఏజీ అంచనా 2,900 డాలర్లుగా ఉన్నది.

### మరో రూ.1,000 డౌన్


బంగారం ధరలు శనివారం మరింత తగ్గుముఖం పట్టాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాములు రూ.980 దిగి రూ.77,890గా నమోదైంది. 22 క్యారెట్ రూ.900 పడిపోయి రూ.71,400 పలికింది. మార్కెట్‌లో డిమాండ్ పడిపోవడమే కారణమని వ్యాపారులు చెప్తున్నారు. కాగా, శుక్రవారం కూడా ధరలు బాగా తగ్గిన విషయం తెలిసిందే. ఢిల్లీలో ఒక్కరోజే 24 క్యారెట్ తులం రూ.1,400 క్షీణించింది. ఇక వెండి కిలో ధర ఏకంగా రూ.4,200 పతనమై రూ.92,800 వద్దకు పరిమితమైంది. ఈ ఏడాది కిలో ధర లక్షా 2 వేల రూపాయల ఆల్‌టైమ్ హైని తాకినది తెలిసిందే.

## సుజుకి ఈ-విటారా నుంచి టయోటా అర్బన్ క్రూయిజర్ ఈవీ జనవరిలో భారత్ మార్కెట్లో ఆవిష్కరణ




ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా కిర్లోస్కర్.. బ్రిటన్ మార్కెట్లో తన అర్బన్ క్రూయిజర్ ఈవీ కారును ఆవిష్కరించింది. సుజుకి మోటార్స్ ఈ-విటారా బ్యాడ్జితో రూపుదిద్దుకున్నదీ అర్బన్ క్రూయిజర్ ఈవీ. ఈ ఏడాది ప్రారంభంలో సుజుకి ఈ-విటారా ఆవిష్కరించారు. టయోటా, మారుతి సుజుకిల నుంచి వస్తున్న రెండు ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కార్లు వచ్చేనెలలో భారత్ ఎక్స్ పోలో ప్రదర్శించనున్నారు. మారుతి సుజుకి, టయోటా మధ్య టెక్నాలజీ మార్పిడి ఒప్పందం ఉన్న సంగతి తెలిసిందే. సుజుకి ఈవీఎక్స్ కాన్సెప్ట్ ఆధారంగా రూపుదిద్దుకున్నదే టయోటా అర్బన్ క్రూయిజర్ ఈవీ. గుజరాత్ లోని మారుతి సుజుకి ప్లాంట్ లో టయోటా అర్బన్ క్రూయిజర్ ఈవీ / సుజుకి ఈ విటారా తయారవుతాయి. తొలుత భారత్ మార్కెట్లో మారుతి సుజుకి తన ఈ-విటారా కారును ఆవిష్కరిస్తుంది. అటుపై టయోటా తన అర్బన్ క్రూయిజర్ ఈవీ కారును మార్కెట్లోకి తీసుకొస్తుంది. అర్బన్ క్రూయిజర్ ఈవీ, ఈ-విటారా కార్లు బ్యాటరీ ఎలక్ట్రిక్ వెహికల్స్ (బీఈవీ) డెడికెటేడ్ ప్లాట్ ఫామ్ ఆధారంగా రూపుదిద్దుకున్నాయి. హై ఓల్టేజ్ భాగాల నుంచి రక్షణ కల్పిస్తూ ఈ రెండు కార్లను నిర్మించారు. టయోటా అర్బన్ క్రూయిజర్ ఈవీ కారు స్లీక్ ఫ్రంట్, ఎల్ఈడీ డీఆర్ఎల్స్ , ఎల్ఇడీ టెయిల్ ల్యాంప్స్ తోపాటు ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్, మస్క్యులర్ ఫ్రంట్ అండ్ రేర్ బంపర్లు, 18/19 అంగుళాల వీల్స్ ఉంటాయి. బ్లాక్ రూఫ్ తోపాటు డ్యుయల్ టోన్ ఆప్షన్లతో వస్తోంది టయోటా అర్బన్ క్రూయిజర్ ఈవీ. టయోటా అర్బన్ క్రూయిజర్ ఈవీ ఇంటిగ్రేటెడ్ 10.25 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ ప్యానెల్, 10.1 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్ మెంట్, వైర్ లెస్ చార్జర్, జేబీఎల్ ప్రీమియం ఆటో సిస్టమ్, 360-డిగ్రీ కెమెరా అండ్ సన్ రూఫ్, ప్రీ కొల్లిషన్ సిస్టమ్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ డిపార్చర్ అల్టర్, లేన్ కీప్ అసిస్ట్ తదితర అడాస్ సేఫ్టీ ఫీచర్లు ఉంటాయి. సింగిల్ చార్జింగ్ తో 500 కిమీ దూరం ప్రయాణిస్తుందని భావిస్తున్నారు. దీని ధర సుమారు రూ.19 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం కానున్నది.

# యూపీఐపై క్రెడిట్ లైన్ ఎలా వాడుకోవాలో తెలుసా?



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ).. తమ తాజా ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)పై కస్టమర్లకు 'ప్రీ-శాంక్షన్డ్ క్రెడిట్ లైన్' సౌకర్యాన్ని కల్పించేందుకు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులకూ అనుమతిచ్చింది. నిజానికి గత ఏడాది సెప్టెంబర్‌లోనే యూపీఐపై క్రెడిట్ లైన్ సదుపాయం మొదలైంది. అయితే ఇప్పటిదాకా షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల్లోనే ఆ సేవలు అందుబాటులో ఉన్నాయి. కానీ ఇప్పుడు చిన్నతరహా బ్యాంకులైన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులకూ ఆర్బీఐ ఈ వీలు కల్పించింది. ఈ నిర్ణయం యూపీఐ యూజర్లకు మరింత కలిసి రానున్నది. త్వరలోనే ఇందుకు సంబంధించి స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులకు విధివిధానాలను ఆర్బీఐ ప్రకటించనున్నది. కాగా, అసలు ఈ యూపీఐపై 'ప్రీ-శాంక్షన్డ్ క్రెడిట్ లైన్' అంటే ఏమిటి? ఎలా ఈ సౌకర్యాన్ని రుణగ్రహీతలు పొందవచ్చో తెలుసుకుందాం.

### ఇదీ సంగతి..

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) వివరాల ప్రకారం 'ప్రీ-శాంక్షన్డ్ క్రెడిట్ లైన్ ఆన్ యూపీఐ' అనేది ఆర్బీఐ విజన్‌కు అనుగుణంగా అభివృద్ధిపర్చిన ఓ సరికొత్త ఆర్థిక వెసులుబాటు. దీనిద్వారా బ్యాంకుల నుంచి వ్యక్తులు, వ్యాపారులు తక్షణ రుణాలను పొందవచ్చు. యూపీఐ ద్వారా లావాదేవీల కోసం ఈ రుణాలను వెంటనే వినియోగించుకోవచ్చు. అయితే యూపీఐ యాప్స్ ద్వారా క్రెడిట్ లైన్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలనుకుంటే ముందు గా మీకు సేవింగ్స్ ఖాతా (యూపీఐ యాప్స్‌కు లింకై ఉన్న సేవింగ్స్ అకౌంట్) గల బ్యాంక్ నుంచి ఆమోదం పొందాలి. ఇందుకోసం ఓ అప్లికేషన్‌ను బ్యాంక్‌లో సమర్పించాలి. అప్పుడు బ్యాంక్ మీ అర్హత, ఆదాయం, క్రెడిట్ స్కోర్, రుణ చరిత్రను పరిశీలిస్తుంది. ఈ క్రమంలో ఆదాయం, గుర్తింపు, చిరునామా, ఇతరత్రా అవసరమైన డాక్యుమెంట్లను బ్యాంక్‌కు సమర్పించాల్సి ఉంటుంది. అన్నింటినీ పరిశీలించిన తర్వాత బ్యాంక్ ఆమోదిస్తే మీకు క్రెడిట్ లైన్ సౌకర్యం లభిస్తుంది. అవసరం ఉన్నప్పుడు దీన్ని ఉపయోగించుకోవచ్చు.

### ఎలా లింక్ చేసుకోవాలి?

ఎన్పీసీఐ వెబ్‌సైట్ ప్రకారం తొలుత గూగుల్ ప్లే స్టోర్ నుంచి యూపీఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఒకవేళ మీ స్మార్ట్‌ఫోన్‌లో ఇప్పటికే ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం తదితర యూపీఐ యాప్‌లు ఉన్నైట్టైతే మళ్లీ ఏ డౌన్‌లోడ్‌లూ అవసరం లేదు. ఉదాహరణకు ఫోన్‌పేలోకి లాగిన్ అయిన తర్వాత పైన కుడివైపు చివర్లో కనిపించే రౌండ్ బాక్స్‌లో ఉన్న కొశ్చన్ మార్క్‌పై క్లిక్‌చేస్తే ఓ కొత్త పేజీ ఓపెన్ అవుతుంది. అందులో ప్రొఫైల్ అండ్ పేమెంట్స్ ఆప్షన్ ఉంటుంది. దానిపై క్లిక్‌చేసి పేమెంట్స్ మెథడ్స్‌ను ఎంచుకోవాలి. అందులో మీకు యూపీఐ క్రెడిట్ లైన్ ఆప్షన్ ఉంటుంది. దాన్ని ఎంచుకొంటే మీకు క్రెడిట్ లైన్ సౌకర్యాన్ని కల్పించిన బ్యాంక్ కనిపిస్తుంది. దానిపై క్లిక్‌చేసి పిన్ నెంబర్ ద్వారా పేమెంట్స్‌ను పూర్తి చేయవచ్చు. అలాగే అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, ఫోన్‌పే తదితర యాప్‌ల ద్వారా కూడా బై నౌ-పే లేటర్ సదుపాయాలు లభిస్తున్నాయి.

### గుర్తుంచుకోండి..

ఈ క్రెడిట్ లైన్ రీపేమెంట్స్.. బ్యాంకునుబట్టి ఒక్కో రకంగా ఉంటాయి. అలాగే మీ ఖాతాలో నగదు నిల్వలు లేకపోయినా రుణం ద్వారా మీ అవసరాలను యూపీఐ పేమెంట్స్‌తో చేసుకుంటున్నందున దీనికి వడ్డీరేట్లు కూడా ఎక్కువే ఉంటాయి. ఇక అప్రమత్తంగా లేకపోతే సైబర్ మోసాలకూ తావుంటుంది.